Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
27-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 17

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఆర్జీవీ ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

అమరావతి, నవంబర్ 26: వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. ఆర్జీవీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.



2లో

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు

బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం

కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే




2లో


## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందికి ఉద్యోగాలు

రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాల కల్పన

రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి





## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే

ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది

ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..

కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందే

మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని

దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..

ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి

కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది

నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..

కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.

సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్

**సిరిసిల్ల, (క్రైమ్ మిర్రర్):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు.

మిగతా 2లో

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

## కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

## రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం

ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం విజయోత్సవ సభ..

నియామక పత్రాలు అందజేయనున్న సీఎం

9 వేల మంది అభ్యర్థులకు అందజేసే అవకాశం

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు

కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు

త్వరగా పూర్తి చేస్తామని హామీ



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

మిగతా 2లో



మిగతా 2లో

# ఫడణవీసే కొత్త సీఎం!

మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ శిందే రాజీనామా

ప్రకటనకు మరో 3 రోజులు?..సీఎం పదవికి శిందే రాజీనామా

ఆపద్ధర్మ సీఎంగా కొనసాగింపు



## ప్రజలకు మెరుగైన జీవితం మన బాధ్యత

ప్రజలకు మెరుగైన జీవితం మన బాధ్యత

కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు కలిసి పని చేయాలి

పౌరుల క్రియాశీల భాగస్వామ్యంతో రాజ్యాంగ ఆదర్శాలు బలోపేతం

రాజ్యాంగ దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

'రాజ్యాంగ అసెంబ్లీ' సంప్రదాయాలను కొనసాగిద్దాం: స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ, నవంబరు 26: రాజ్యాంగ స్ఫూర్తితో సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు కలిసి పనిచేయడం కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థల బాధ్యత అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.

మిగతా 2లో

## మాగనూరు స్కూల్లో వికటించిన మధ్యాహ్న భోజనం

21మంది విద్యార్థులకు అస్వస్థత..

వారం రోజుల్లో వరుసగా రెండో ఘటన

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

మిగతా 2లో

## జగన్‌కు ఆదానీ ముడుపులు

సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

ఢిల్లీ పర్యటనలో బిజీగా డిప్యూటి సిఎం పవన్

కేంద్రమంత్రులతో వరుస భేటీలు





# ఇచ్చిన మాట ప్రకారం కులగణన



(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.

దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## గత పదేళ్లలో రైల్వే శాఖలో 5లక్షల మందికి ఉద్యోగాలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పదేళ్లలో రైల్వే శాఖ 5లక్షల ఉద్యోగులను రిక్రూట్ చేసుకుందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.. గత దశాబ్ద కాలం (2014 - 2024) లో రైల్వే శాఖ ఐదు లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసిందని, ఇది అంతకుముందు దశాబ్దం (20042014) కంటే ఎక్కువగానే ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. నాగ్‌పూర్‌లోని అజనీ రైల్వే గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ సదస్సులో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం 12,000 జనరల్ కోచ్‌లు ఉత్పత్తిలో ఉన్నాయని, రానున్న కాలంలో మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. 2004 %-% 2014 మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్ సంఖ్య 4.4 లక్షలు అని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా వార్షిక రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఇది అంతకుముందెన్నడూ జరగలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బిఎల్ భైరవ, సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధరమ్‌వీర్ మీనా, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నీను తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటులో అడుగుపెట్టే ముందు రాజ్యాంగానికి తలవంచాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంజ్ఞను కూడా వైష్ణవ్ అభినందించారు. రాజ్యాంగం పట్ల గౌరవం ప్రతీకాత్మకతకు మించినది.. అది ఆయన చర్యలో ప్రతిబింభిస్తుందన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ కృషిని స్మరించుకునే సావనీర్‌ను వైష్ణవ్ ఆవిష్కరించారు. ముందుగా దీక్షాభూమిలోని సెంట్రల్ మెమోరియల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రెండు రోజుల సదస్సు ఇవ్వాల్టితో ముగియనుంది.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

## జగన్‌కు ఆదానీ ముడుపులు

(మొదటి పేజీ తరువాయి)



**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హోంశాఖ, శాంతిభద్రతలు తన పరిధిలో లేవని చెప్పారు. దిల్లీలో కేంద్రమంత్రులను కలిసిన అనంతర మీడియాతో ఆయన మాట్లాడారు. 'మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎందుకు పట్టుకోవట్లేదని మీడియా అడుగుతోంది. వారిని పట్టుకోవడంలో తటపటాయింపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పోలీసులను వారి పనులను చేసుకోనివ్వండి.. నా పని నేను చేస్తా. హోం శాఖ, శాంతి భద్రతలు నా పరిధిలో లేవు. నేనేం మాట్లాడినా బాధ్యతగా మాట్లాడాలి. మీడియా నన్ను అడిగిన ప్రశ్నలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. గత ప్రభుత్వంలో బాధ్యత, జవాబుదారీతనం, పారదర్శకత లేవు' అని పవన్ విమర్శించారు. అంతకుముందు కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్‌తో పవన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలో పర్యాటకానికి సంబంధించి కొన్ని అంశాలను షెకావత్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక వర్సిటీ వంటి 7 అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. వీటికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రక్షిత మంచినీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో నీటి సమస్యలకు సంబంధించిన పలు అంశాల తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్నారు.భేటీ ముగిసిన అనంతరం పవన్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గజేంద్ర సింగ్ అంటే అపారమైన గౌరవం ఉందని, ఆయన జలశక్తి మంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు సహకరించారని అన్నారు. పర్యాటక రంగంలో 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని, ఆంధ్రప్రదేశ్‌కు 975 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, గండికోట ఇండియన్ గ్రాండ్ కేనియన్‌లా అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం పెట్టాలని కోరామని.. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు.. పెండింగ్ ప్రాజెక్టులు.. ఇతర అంశాలపై వారితో చర్చలు జరిపామన్నారు.బుధవారం ఉదయం పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పవన్ కళ్యాణ్ భేటీకానున్నారు.

### మాగనూరు స్కూల్లో వికటించిన మధ్యాహ్న భోజనం



**నారాయణపేట,(క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో మురళీధర్‌రెడ్డి, భోజన నిర్వహణ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంతులు, కడుపునొప్పితో 30 మంది విద్యార్థులు జిల్లా దవాఖానాలో చేరిన దుస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. మాటలే తప్ప చేతలు లేని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వాలని.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు.

## ఫడణవీసే కొత్త సీఎం!

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ శిందే రాజీనామా చేశారు. తన రాజీనామాను గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు సమర్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని శిందేకు గవర్నర్ సూచించారు. మహారాష్ట్ర కొత్త సీఎంగా దేవేంద్ర ఫడణవీసను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసే అవకాశం ఉంది. హెూం మంత్రిత్వ శాఖ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందని తెలిసింది. రెండున్నరేళ్ల ఫార్ములా ఉండదని, ఐదేళ్లు ఫడణవీస్ సీఎంగా కొనసాగుతారని పార్టీ వర్గాల సమాచారం. ఈ విషయంలో పూర్తి స్థాయి స్పష్టత రానప్పటికీ అధికారిక ప్రకటనకు మరో రెండు, మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫడణవీసను సీఎం చేస్తే ఏక్‌నాథ్ శిందేను డిప్యూటీ సీఎం చేస్తారని ప్రచారంలో ఉంది.దీనికి తోడు కీలకమైన పట్టణాభివృద్ధి శాఖ కూడా ఇస్తారని తెలిసింది. అయితే ఆయన డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించకపోతే కేంద్ర మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. శిందే కేంద్ర మంత్రి పదవికి ఒప్పుకున్నా డిప్యూటీ సీఎం పదవి శివసేనకు ఇస్తామని బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చినట్లు తెలిసింది. శివసేన నుంచి ఉదయ్ సామంత్, శంభురాజే దేశాయ్, దీపక్ కెసార్కర్‌లలో ఒకరిని డిప్యూటీ సీఎంగా ఎంపిక చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. శిందే డిప్యూటీ సీఎం పదవిని లేదా కేంద్ర మంత్రి పదవిని తీసుకోవాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అఠవాలే సలహా ఇచ్చారు. మరోవైపు, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా కొనసాగుతారని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఆర్థిక శాఖ సహా కీలకమైన పది శాఖలు ఎన్సీపీకి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు.

## జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, నవంబర్ 26 (ఆర్ఎన్ఎ): తెలంగాణ జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సబ్జెకుల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా జేఎల్ ఎకనామిక్స్ ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా విడుదల చేసింది. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడి యం పోస్టులకు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. మరోవైపు జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. నేడు మరి కొంతమంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో ప్రకటించింది. బోటనీ, హిందీ, తెలుగు, జువాలజీ అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వెరిఫికేషన్‌ను నిర్వహిస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఈ రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు గైర్హాజరైన వారికి ఈ నెల 27న (బుధవారం) రిజర్వ్‌డేలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టవల్సిన గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. నవంబర్ 27వ తేదీతో తుది గడువు ముగియనుండగా.. దానిని డిసెంబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్టు బోర్డు కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 17వ తేదీ వరకు, రూ. 1000 ఆలస్య రుసుముతో డిసెంబర్ 24, రూ.2000 ఆలస్య రుసుముతో జనవరి 1 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

## జీడిమెట్ల పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదం..

### ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు

హైదరాబాద్, నవంబర్ 26(ఆర్ఎన్ఎ): జీడిమెట్ల పారిశ్రామి వాడలో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్లాస్టిక్ బ్యాగుల తయారీ పరిశ్రమలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకుని మంటలు ఆర్పుతున్నారు. నాలుగు ఫైరింజన్‌లు, ఆరు వాటర్ ట్యాంకర్‌ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఆరు గంటలుగా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నా ఇప్పటికి మంటలు అదుపు కాలేదు. ఘటనా స్థలంలో పరిస్థితిని జీడిమెట్ల సీఐ, బాలనగర్ ఏసీపీ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం లేదని పోలీసులు తెలిపారు. అయితే భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం

యాదగిరిగుట్ట, (క్రైమ్ మిర్రర్): డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు యాదగిరిగుట్టను కూడా తాకింది. ఎవ్వరూ ఊహించని విధంగా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఆరుగురు నిందితుల ఉన్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు. గతకొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎపిడ్రిన్ అనే డ్రగ్ తయారీ చేస్తున్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట కేంద్రంగా తయారు చేస్తున్న ఈ డ్రగ్ నీ హైదరాబాద్, ముంబై తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుండి యాదాద్రి భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామగుండంలో రూ. కోటి 30 లక్షల గంజాయి దహనం

రామగుండం, (క్రైమ్ మిర్రర్): పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో పట్టుబడ్డ రూ.కోటి 30 లక్షల విలువగల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మానకొండూరు వద్ద పోలీసులు దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 నుంచి వివిధ పోలీసు స్టేషన్‌లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుంచి 521.544 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కోసం శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశామన్నారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు రూ. 1,30,38,600 వివరించారు. అక్రమార్జనలో భాగంగా గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైనా గంజాయి , ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

## పాటల రచయిత కులశేఖర్ కన్నుమూత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ పాటల రచయిత కులశేఖర్ కన్నుమూశారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన మంగళవారం తుది శ్వాస విడిచారు. దీంతో పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కుల శేఖర్ మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 100 సినిమాలకి పైగా పాటలు రాసి తిరుగులేని రైటర్?గా ఎదిగిన కులశేఖర్.. 15, ఆగస్ట్ 1971న సింహాచలంలో జన్మించారు. స్కూల్లో ఉన్నప్పుడు పాటలు రాసి బహుమతులు అందుకున్నారు కులశేఖర్. తర్వాత జర్నలిస్టుగా కెరీర్ మొదలుపెట్టారు. సాహిత్యం మీద ఆసక్తి ఉండడంతో సిరివెన్నెల సీతారామశాస్త్రి దగ్గర శిష్యరికం చేస్తూ సినీ గీతాల రచనలో మెళకువలు తెలుసుకున్నారు.

# చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే

### ఫుడ్ పాయిజన్ ఘటనలపై దాసోజు శ్రవణ్ ధ్వజం

### విద్యార్థులు చనిపోతున్నా చలనం ఉండదా.. ?

### కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంజన్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో మరణమృదంగాలా అని మండిపడ్డారు. ఎవరిదీ పాపమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఉరఫ్ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, అసమర్ధత కారణంగా తన సొంత జిల్లాలోని మక్తల్ మండలం మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్ జరిగిందని దాసోజు శ్రవణ్ అన్నారు. మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు, తల నొప్పి, కడుపు నొప్పితో విద్యార్థులు విలవిలలాడిపోయారని పేర్కొన్నారు. మక్తల్ ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలించారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణించారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారని అన్నారు. ఈ పాపం ఎవరిదీ అని ప్రశ్నించారు. ప్రత్యేక విద్యా శాఖ మంత్రి, పూర్తి బాధ్యతలతో ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించకుండా రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఢిల్లీలో బిజీ బిజీగా ఉన్నారని.. ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్‌లో బిజీగా ఉన్నారని.. ఈ ఘటనలపై కనీస రివ్యూ కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో తమ నిర్లక్ష్యంతో, అసమర్ధతతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరనేరానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరూ ప్రజాకోర్టులో శిక్షార్హులే అని స్పష్టం చేశారు. విద్యార్థులు మరణిస్తున్నా ఈ ప్రభుత్వంలో చలనం ఉండదా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై 20 రోజులకు పైగా చికిత్స పొంది గురుకుల విద్యార్థిని శైలజ మరణించిన మరుసటి రోజే.. మళ్లీ ఉమ్మడి పాలమూరులో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ కావడంతో 30 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురి కావడానికి ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ, హెూం శాఖ, మున్సిపల్ శాఖ మంత్రుల నియామకానికి దిక్కులేదు అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. ఏడాది పాలనలో గురుకుల విద్యను దిగజార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్టు శిఖరం ఎత్తుగా ఉన్న గురుకులాల ప్రతిష్టను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని అన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల, వసతీగృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. గిరిజన విద్యార్థి శైలజ మరణం ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని ఆరోపించారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్‌చేశారు. మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు.

## మళ్లీ బీఆర్ఎస్ లోకి అరూరి రమేష్?

### మళ్లీ పార్టీ మారతారని జోరుగా ప్రచారం



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. అరూరి తిరిగి బీఆర్ఎస్ బాట పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ కార్యక్రమాల్లో ఆయన పెద్దగా పాలుపంచుకోకపోవడం ఈ ప్రచారానికి ఊతం ఇస్తున్నాయి. దాదాపు పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగి, ఎంపీ ఎలక్షన్స్ కు ముందు బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మళ్లీ యూటర్న్ తీసుకోబోతున్నారా? కాషాయ కండువా వదిలి మళ్లీ కారు ఎక్కనున్నారా? వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు ఇదే చర్చ జోరుగా నడుస్తోంది. బీజేపీ నుంచి లోక్ సభ బరిలో నిలిచిన ఆయన.. ఆ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కడా సరిగా కనిపించకపోవడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాలుపంచుకోకపోవడం ఆయన పార్టీ మారబోతున్నారనే ప్రచారానికి కారణం అయ్యాయి. దీంతో మళ్లీ ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకోబోతున్నారనే చర్చకు దారితీశాయి. అధికారికంగా అరూరి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా స్థానిక సంస్థల ఎన్నికలకు కాస్త అటుఇటుగా ఆయన పార్టీ మారడం ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఇదే విషయం గురించి ఆయన తన సన్నిహితులతో చర్చించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అరూరి రమేష్ 2009 ఎలక్షన్స్ టైమ్ లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుంచి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థిగా 2014 లో పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి శ్రీధర్ పై దాదాపు 86 వేల ఓట్లకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పగిడిపాటి దేవయ్యపై 99 వేలకు పైగా ఓట్లు సాధించి బంపర్ మెజారిటీతో గెలుపొందారు. ఇలా రెండు సార్లు రికార్డు మెజారిటీతో విజయం సాధించిన ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో లక్షకు పైగా మెజారిటీ సాధిస్తాననే ధీమాతో బరిలో నిలిచారు. కానీ వ్యక్తిగతంగా ఆయన క్యాడర్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు కాంగ్రెస్ కు వచ్చిన హైప్ తో ఆయన చిత్తుగా ఓటమి పాలయ్యారు. దాదాపు 19,458 ఓట్ల తేడాతో అరూరి రమేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓటమి చవి చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత అరూరి రమేశ్ తన వ్యూహం మార్చుకున్నారు. ఎలాగైనా పవర్ లో ఉండాలనే ఉద్దేశంతో ఎంపీగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. కానీ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే లాభం లేదనే ఉద్దేశంతో నాటకీయ పరిణామాల నడుమ బీజేపీ లో చేరారు.

## ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

### సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు.


## రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

### మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు. 'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు. ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

ఎడిటోరియల్



# రాచనాగుల రహస్యం బయటపడింది

పేరుకు తగినట్టుగానే రాచనాగు చాలా పొడవైన పాము. దీనినే కింగ్ కోబ్రా అంటామను. ఇది మూడు నుంచి నాలుగు అడుగుల పొడవు ఉంటుంది. దీన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.సాధారణంగా ఇది మనుషులకు దూరంగా ఉంటుంది. అయినప్పటికీ వాటిపైన సర్వేలు నిర్వహించే సమయంలో, లేదా వాటిని రక్షించే సమయంలో, లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో రాచనాగులు మనుషులపై దాడి చేసే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితిలోనే, సరీసృపాల పరిశోధకులు డాక్టర్ గౌరీ శంకర్‌ను 2005లో కోబ్రా కాటు వేసింది. ఏనుగును సైతం చంపగల ఈ విషసర్పం కాటు వేసిన తర్వాత, ఆయన మరణం అంచుల వరకు వెళ్లి వచ్చారు. ఆ తర్వాత కోబ్రాపై ఆయన మరింత నిశితంగా పరిశోధనలు చేయడం ప్రారంభించారు. ఈ పరిశోధనల్లో భాగంగా ఆయన బృందం 180 ఏళ్లకు పైగా వెలుగుచూడని ఓ శాస్త్రీయ రహస్యాన్ని బయటకు తీసింది. పాము కాటుకు, ప్రత్యేకించి కోబ్రా కాటుకు ఎలాంటి మందూ లేదు. థాయ్‌లాండ్ నుంచి ఔషధాలు దిగుమతి చేసుకుంటాం. డాక్టర్ గౌరీ శంకర్‌ను పాము కరిచినప్పుడు థాయ్‌లాండ్ నుంచి తెచ్చిన ఔషధం ఆయన శరీరానికి సరిపడలేదు. అలాగే భారత్‌లో అందుబాటులో ఉన్న కంబైన్డ్ ఎ÷-లాసెంటల్ ఔషధం కూడా అలర్జీలకు కారణమవుతోంది.అదృష్టవశాత్తూ ఆ పాము ఆయన్ని పూర్తిస్థాయిలో కాటేయలేదు. కోబ్రా విషం వల్ల కలిగే నాడీ సంబంధిత సమస్యలకు యాంటీ ఎమెటిక్ డ్రగ్స్ సరిగ్గా పనిచేయకపోతే పాము కాటు తర్వాత కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. కరోనా మహమ్మారి విజృంభించిన తొలినాళ్లలో సరైన మందులు లేకపోవడంతో పాము కాటు తర్వాత అతనిలో కనిపించిన లక్షణాల ఆధారంగా చికిత్స అందించారు.చాలా అడ్డంకులను దాటుకుని చివరకు గౌరీ శంకర్ కోలుకున్నారు. తర రకాల పాములపై చేసినన్ని అధ్యయనాలు కింగ్ కోబ్రాపై జరగలేదు. గత 15 ఏళ్లుగా మాత్రమే ఇలాంటి అధ్యయనాలు మొదలయ్యాయి. ఇన్నేళ్లుగా నిర్వహించిన అధ్యయనాలన్నీ.. బంధించి ఉన్న కోబ్రాలపై మాత్రమే జరిగాయి. కోబ్రాల సహజ ఆవాసాలలో లోతైన అధ్యయనాలు జరగలేదు. అందుకే వాటి గురించిన శాస్త్రీయ నిజాలు అనేక ఏళ్లుగా బయటకు రాలేదు. ప్రపంచంలో మొత్తం నాలుగు రకాల కోబ్రా జాతులున్నాయి. కోబ్రా జాతులను గుర్తించి, పేర్లు పెట్టేందుకు 1961వరకు ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి ఫలించలేదు. డాక్టర్ గౌరీ శంకర్ బఈందం పూర్తి సమాచారంతో ఇప్పుడు అది చేయగలిగారు. క్కో రకం కోబ్రా ఒక్కో తరహా ప్రత్యేక భౌగోళిక పరిస్థితుల్లో నివసిస్తుంది. పశ్చిమ కనుమలలో ఒక్క జాతికి చెందిన రాచనాగు మాత్రమే ఉంది. న్నాళ్లూ భారతదేశంలో ఓఫియోఫేగస్ హన్నా అనే శాస్త్రీయ నామం ఉన్న ఒక రాచనాగు జాతి మాత్రమే నివసిస్తుందని భావించారు. అదే శాస్త్రీయ నామానికి చెందిన రాచనాగ జాతులు ఉత్తర భారతదేశంలో, తూర్పు భారత్‌లో ఉన్నాయని గుర్తించారు. అలాగే తూర్పు పాకిస్తాన్‌లోనూ అవి ఉన్నాయి. ఈ రాచనాగు, పశ్చిమ కనుమలలో నివసించే రాచనాగు రెండు విభిన్నజాతులకు చెందినవి. దశాబ్దంపాటు డాక్టర్ గౌరీ శంకర్, ఆయన బృందం నిర్వహించిన పరిశోధనలో ఇది తేలింది.తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోని పశ్చిమ కనుమల్లో నివసించే ప్రత్యేక జాతి ప్రపంచంలో మరెక్కడా లేదని ఈ అధ్యయనంలో తేలింది. పరిశోధకులు ఈ ప్రత్యేకమైన కింగ్ స్నేక్‌కు ఓఫియోఫాగస్ కళింగ అని్నాగు అని పిలుస్తున్నప్పటికీ, ఇవి శాస్త్రీయంగా కోబ్రా కుటుంబానికి చెందినవే, కానీ వీటి లక్షణాలు వేరుగా ఉంటాయి. రెండు రకాల పాముల ఆవాసాలు, జీవనశైలి, ప్రవర్తనలో తేడాలు ఉన్నాయి. కోబ్రాలు నాజా జాతికి చెందినవి. కానీ, రాచనాగులను ఓపియోఫేగస్ జాతి కింద వర్గీకరించారు. శరీర పరిమాణంలో రెండింటికీ చాలా తేడా ఉంది. కోబ్రాలు 6 నుంచి 8 అడుగుల వరకు పెరుగుతాయి. కానీ భారతదేశంలో కనిపించే రాచనాగు గరిష్ఠంగా 14 అడుగుల వరకు పెరుగుతుంది. కోబ్రా శరీరమంతా ఒకే రంగులో ఉంటుంది. కానీ కింగ్ కోబ్రా శరీరంపై లేత రంగులో చారలుంటాయి. నుషులు నివసించే ప్రాంతాలలో డ్రాగన్ ఎక్కువగా కనిపిస్తుంటుంది. అయితే, రాచనాగులు ఎక్కువగా దట్టమైన, ఎత్తైన అడవులలో నివసిస్తాయి. ఇటీవలి కాలంలో అవి జనావాసాల్లో కూడా కనిపిస్తున్నాయి. ఒకే చోట ఒకటి కంటే ఎక్కువ కోబ్రాలు కనిపిస్తే ఆందోళన కలుగుతుంది. అయితే రాచనాగులు మనుషులు నివసించే ప్రాంతాల్లో ఉండగలవు. అంతే కాకుండా అవి తీసుకునే ఆహారంలో, సంతానోత్పత్తి విధానంలో తేడాలున్నాయి. రాచనాగులకు గూడు కట్టుకుని, అందులో గుడ్లు పెట్టే అలవాటు ఉంది. గుడ్లు పొదిగి పిల్లలయ్యేదాకా ఆ పాములు వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తాయి. కోబ్రాలకు కూడా గుడ్లను సంరక్షించే అలవాటు ఉన్నప్పటికీ... వాటికి గూడు కట్టుకునే అలవాటు లేదు. వీటితో పాటు ఈ రెండింటి మధ్య ఇంకో ముఖ్యమైన తేడా ఉంది. చి÷-టటెలుకలు, పక్షులు, కప్పలు వంటివాటిని కోబ్రాలు తింటాయి. కానీ కింగ్ కోబ్రా తినే ఆహారంలో ఇతర పాములు మొదటి ప్రాధాన్యంగా ఉంటాయి. పచ్చపాములను, ఇతర చిన్న పాములను ఇవి తింటాయి. కింగ్ కోబ్రా కాటు వల్ల మరణించే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. భారత్‌లో యాంటీ ఎమెటిక్స్ అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టకపోడానికి ఇది ఓ కారణం. భారత దేశంలో కోబ్రా కాటువేయడం చాలా తక్కువగా జరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల కొంచెం ఇవి పెరిగాయి. దీని కాటుకు పూర్తి స్థాయిలో మందు లేదు. వీటి మందుతయారీపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

**నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది.**



# వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..

గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే.

పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.

వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్ఎస్ఎస్ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం, సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహిచేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.



# మహా పీఠంపై ఎవరు? తెరపైకి కొత్త ముఖాలు !

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' బంపర్ మెజార్టీ సాధించింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతు ఇస్తారా?ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది. హారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. మహా వికాస్ అఘాడి పరిస్థితీ అదే. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు. అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు. అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. 'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేము. బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చు. అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శివసేన, ఎన్సీపీలో సీఎం అభ్యర్థులు ఒక్కొక్కరే ఉన్నారు కానీ బీజేపీలో ఆ సంఖ్య పెద్దదే. ఫడణవీస్ కాకుండా వినిపించే మరో పేరు వినోద్ తావ్డే.హారాష్ట్ర రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు 'ఎదిగిన' వినోద్ తావ్డే 2014 నుంచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాగలరా? ఎన్నికలకు కేవలం ఒక రోజు ముందు, గోరేగావ్‌లోని వివంతా హోటల్ దగ్గర తావ్డే డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ బహుజన్ వికాస్ అఘాడి కార్యకర్తలు వినోద్ తావ్డేను చుట్టుముట్టారు.ఈ కేసు జనం నోళ్లలో నానింది. ఈ కేసు కారణంగా వినోద్ తావ్డేతో పాటు బీజేపీకి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు, మహాయుతి కూటమి అధికారంలోకి వస్తే పాత ముఖాన్ని తిరిగి తీసుకురావచ్చు లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఇవ్వవచ్చు అని తావ్డే అన్నారు. ఆయన ప్రకటన తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది. వినోద్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆసక్తిగా ఉన్నారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, వినోద్ తావ్డే ఇప్పుడు ముఖ్యమంత్రి కాగలరా అనేది కాలమే నిర్ణయించాలి. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే పేర్లు చర్చలో ఉన్నాయి. ఖడ్సే ప్రస్తుతం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో ఉన్నారు. దాంతో ఆయనకు ఇప్పుడు ఎలాంటి అవకాశం లేదు. పంకజ ముండేకు కూడా అవకాశం రావొచ్చని అంటారు కొందరు విశ్లేషకులు. లోక్‌సభ ఎన్నికలలో పంకజ ముండే ఓడిపోయారు. అయినప్పటికీ మహారాష్ట్ర బీజేపీలో ఆమె కీలక మహిళా నేత.ముఖ్యమంత్రి పదవికి మహిళా నేతలను పరిగణనలోకి తీసుకుంటే ఆమె ముందుంటారు. అయితే, మహారాష్ట్రలో బీజేపీ కొత్త ముఖంతో ప్రయోగాలు చేసే అవకాశాలు తక్కువే .

# జర్నలిస్టులపై డీఈఓ దురుసు ప్రవర్తన

## విలేకరులు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా...?

## వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్ట్ లపై దాడులు సరికాదు

## డీఈవో అశోక్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ సంఘాల నాయకులు.



క్రైమ్ మిర్రర్, సూర్యాపేట : జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న విద్యాశాఖ అధికారి కార్యాలయానికి కొంతమంది విలేకరులు వెళ్ళారు. సోమవారం పత్రికలలో వచ్చిన ఒక వార్త విషయమై, అనుసంధానంగా వారి వివరాలు అడగడం కోసం కార్యాలయానికి వెళ్ళగా, జిల్లా విద్య శాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులపై మాటల దాడి చేశారు. నువ్వేమైనా ఆఫీసర్ వా, ఇన్వెస్టిగేటర్ వా.. లేకపోతే సిఐడి వా.. ఏ గమ్మునుండు.. ఎవడే నీకు రిపోర్టర్ గా ఇచ్చింది. ఆఫీసులలోకి వచ్చి సమాచారం అడగమన్న రైట్స్ మీకు ఎవరిచ్చారు.? ఏమి రాసుకుంటావో రాసుకో పో.! మీపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు దిగడమే కాకుండా ఆఫీస్ నుంచి బయటికి వెళ్ళు అనే విధంగా ప్రవర్తించారు. ఇదే విషయమై పలువురు జర్నలిస్టులు డీఈఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జర్నలిస్ట్ సంఘ నాయకులు మాట్లాడుతూ... థాయిలాండ్ లో పర్యటించిన ఉపాధ్యాయుల వివరాలు అడిగితే ఒక్క ఉపాధ్యాయుడు వివరాలు చెప్పి, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులను వివరాలు ఇవ్వకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. డీఈవో అశోక్ పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినా, ఈ అధికారిని మార్చకుండా విద్యాశాఖలో తిష్ట వేసి కూర్చున్నాడని పేర్కొన్నారు. ఏ శాఖలోనైనా మంచి, చెడు రెండు ఉంటాయని వాటిని ఉన్నదున్నట్టు రాయడమే జర్నలిస్టుల పని అన్నారు. జర్నలిస్టులు వివరాల కోరితే తప్పుడు సమాచారం ఇచ్చిన డి ఈ ఓ పై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు.కథనంలో భాగంగా విలేకరులు జిల్లా అధికారికి ఫోన్ ద్వారా వివరణ కోరినప్పుడు, వివరణ ఇవ్వకపోవడం డీఈవో నియంతృత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. పత్రిక విలేకరులకు ఇన్వెస్టిగేషన్ కథనాలు రాసే స్వేచ్ఛ లేదా అని, ఇలాంటి అధికారులు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ విచారణ చేసి తగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పై దురుసు ప్రవర్తన మానుకోకపోతే, తగిన గుణపాఠం తప్పదు అన్నారు.పత్రికా విలేకరులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే జర్నలిస్టులంతా ఉద్యమం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ సంఘటనపై జర్నలి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వజ్జ వీరయ్య యాదవ్,ఐతగాని రాంబాబు గౌడ్,ఎస్. సైదులు,బంటు కృష్ణ, శ్యామ్ సుందర్ రెడ్డి, పాల్వాయి జానయ్య,బ్రమ్మచారి,శిగ సురేష్ గౌడ్, శ్రీనివాస్, మోత్కూరి మధు,రామకృష్ణ,నాగరాజు,ఎరుకల సైదులు గౌడ్,రాంబాబు (బాచి),మామిడి శ్రావణ్,వెంకన్న,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్నటువంటి రోడ్డు సమస్యలు మేయర్ దృష్టికి తక్షణమే తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనులు చేపడతామని హామీ ఇచ్చిన మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మోహన్, నర రావ్, నవీన్, శ్రీను, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది...!

### 2కె రన్ నిర్వహించి అవగాహనా చేసిన కలెక్టర్...!

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలి...!

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!




క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 2కే రన్ ను అదనపు కలెక్టర్ సుదీర్,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఆయుధం లాంటిదని,ఆ ఆయుధాన్ని మన చేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు.ఇందుకుగాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఎం ఆర్ ఓ,బిఎల్ఓల దగ్గర,ఆన్ లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధికారులు,వివిధ శాఖల ఉద్యోగులు,కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఉత్తర్ ప్రదేశ్ వాసి మృతి...!



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ఉరి వేసుకొని ఉత్తర్ ప్రదేశ్ వాసి మృతి చెందినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మోహిత్ కుమార్ (31) పరిగి మండలం మాదారం గ్రామంలోని పవన్ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో 20 రోజులుగా దినసరి కూలీగా పనిచేసేందుకు వచ్చాడు.మోహిత్ ఉత్తర్?ప్రదేశ్? లో ఉన్నప్పుడు ఓ మైనర్? బాలిక కేసులో రెండేళ్లు జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ప్లై వుడ్? ఫ్యాక్టరీలో పని చేసేందుకు వచ్చాడు. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి ఎవరితో సరిగ్గా మాట్లాడకుండా ఉంటూ తాగుడుకు బానిస అయ్యాడు.ఇందులో భాగంగానే సోమవారం రాత్రి 9 గంటలకు మద్యం బాటిల్? తెచ్చుకొని తాగాడు. మద్యం సేవించి ఎంత సేపటికి తలుపులు తెరవడం లేదంటూ తన తమ్ముడైన సాహిత్ కుమార్ కు అనుమానం వచ్చి చూడగా మోహిత్? ఉరి వేసుకుని ఉన్నట్లు గుర్తించారు.వెంటనే ఫ్యాక్టరీ యాజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తమ్ముడు సాహిత్? ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామానికి తరలించినట్లు ఎస్?ఐ సంతోష్? కుమార్? తెలిపారు.





# మాలల సింహగర్జన కి జిల్లా నుండి భారీగా సంఖ్యలో మాలలు

### ఏర్పాట్లను పరిశీలిస్తున్న జె ఏ సి,జె ఏ సి కన్వీనర్ తోగారు సుధాకర్

మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): మాలల సింహగర్జన మహాసభకి మంచిర్యాల జిల్లా నుండి ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో మాలలను తరలించే ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు మాలల జె ఏ సి కన్వీనర్ తోగరు సుధాకర్ అన్నారు. జిల్లాలో జె ఏ సి నాయకులు అందరూ కూడా నిర్విరామంగా కృషి చేస్తున్నారని తెలిపారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లతో పాటు, అన్ని గ్రామ పంచాయతిలలోని ప్రతి వార్డు నుండి మాలలు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావటం ఎంతో అభినందనియం అని అన్నారు.ప్రతి గ్రామంలో మాలలందరిని ఐక్యం చేస్తున్న నాయకులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర జనాభాలో 30% ఉన్న మాలలను తక్కువ ఉన్నారన్న తప్పుడు ప్రసారాన్ని తిప్పికొట్టాలన్నారు.మాలలందరు ఐక్యంగా ముందుకు రావటం అభినందనీయం అని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా మాలలందరు ముందురావలన్నారు. ప్రతి ఒక్కరు మహాగర్జన తన భాధ్యతే అని విశేష కృషి చేస్తున్న నా మాల కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక జై భీమ్ లు తెలిపారు.

# మిర్యాలగూడ మస్జిద్ కమిటి ఎన్నికలపై ముసల్లియాన్ వినతి



క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న పురాతన మస్జిదే సరాయి మీరాలం కమిటి ఎన్నికలు నిర్వహించాలనే వినతిపత్రాన్ని ముసల్లియాన్ (నమాజ్ చేసేవారు) జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీకి అందజేశారు.వినతిపత్రంలో ముసల్లియాన్ పేర్కొన్న అంశాల ప్రకారం, మస్జిద్ కమిటి సభ్యుల పదవీ కాలం ఈ నెల 16తో ముగిసింది. గత 30 సంవత్సరాలుగా మస్జిద్ కమిటి ఎన్నికలు జరగకపోవడం వల్ల నాణ్యమైన పాలన లేకపోవడంతో పాటు ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు ఉన్నాయి.కమిటీ నిర్వహణలో పలు లోపాలున్నాయని, మస్జిద్‌కు చెందిన ఆస్తుల నిర్వహణ సక్రమంగా జరగడం లేదని ముసల్లియాన్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఆస్తులకు గుర్తింపు లేకుండా చేయబడుతున్నదని, మస్జిద్ నిధులను పక్కదారి పట్టిస్తున్నారని వారు పేర్కొన్నారు.ప్రజాసామ్యబద్ధమైన ఎన్నికల డిమాండ్ మస్జిద్ కమిటీ ఎన్నికలను ప్రజాసామ్యబద్ధంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. నూతన కమిటి నియామకానికి సంబంధించి వక్ఫ్ బోర్డు అధికారులను తక్షణమే ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముసల్లియాన్ సభ్యులు ఎండీ అస్లం, ఎం ఎ.నాహిద్, ఖాజా హమీదుద్దీన్, జహంగీర్, మోయిద్, సమిఖాద్రీ, జుబేర్, జమీర్, ఆరిఫ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: అడవిదేవులపల్లి మండలం బాలెంపల్లి, చిట్యాల గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ప్రజాపాలన విజయోత్సవాల భాగంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన ఒక సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికినట్లు తెలిపారు. “రాష్ట్రం అప్పుల కుప్పగా ఉన్న పరిస్థితి నుంచి బయటపడుతూ, ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశాం. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం మన ప్రభుత్వ ప్రథమ లక్ష్యం. ఇందిరమ్మ రాజ్యం మాత్రమే గ్రామీణ ప్రాంతాల ప్రగతిని సాధించగలదు,” అని ఆయన చెప్పారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలునాయక్, ఇతర కాంగ్రెస్ నేతలు,బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఎండిన మొక్కలపై చర్యలేవి...?






### పెట్టిన చోటే ఎండిపోతున్న పట్టింపులేదా...?

### కనీసం ఏ అధికారి నర్సరీని పరిశీలించిన దాఖలాలు లేవు..!

### అధికారుల పనితీరుపై విమర్శలు చేస్తున్న గ్రామస్తులు...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మేకలు మేస్తే జరిమానా విధించే అధికారులకు అదే అధికారి నర్సరీలో సుమారు 2వేల మొక్కలు ఎండిపోవడానికి కారకుడైతే అలాంటి అధికారిపై చర్యలు ఎందుకు ఉండవని ఈ విషయం తెలిసిన వారందరూ విమర్శలు చేస్తున్నారు.వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో ఉన్న నర్సరీలో మొక్కలు ఎండుతున్నయని పలు దినపత్రికల్లో వచ్చిన వార్తలకు అధికారుల్లో కనీసం చలనం కూడా లేకుండా పోయింది.వార్తలు వస్తే రాని మాకేంటి అన్నట్లు నర్సరీని సందర్శించకుండా చోద్యం చూస్తున్నారని చిట్టిగిద్ద గ్రామస్తులు మండిపడుతున్నారు. దీనిపైన సంబంధిత పై స్థాయి అధికారులు కూడా నర్సరీలో ఎండిపోయిన మొక్కలకు తమ పంచాయతీ కార్యదర్శి బాధ్యుడని తెలిసి మా శాఖ అధికారిపై మేమెందుకు చర్యలు తీసుకుంటాం అనే విధంగా వ్యవహరిస్తున్నాట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పై స్థాయి అధికారులు నర్సరీని సందర్శించి గాలికి వదిలేసి నీరు పోయకుండా ఎండిపోవడానికి బాధ్యులైన పంచాయతీ కార్యదర్శి పై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేదంటే ఆయనకి వత్తాసు పలుకుతారా అనేది తెలియాల్సి ఉంది.


క్రైమ్ మిర్రర్

2 క్రైమ్ మిర్రర్

నర్సరీలోనే ఎండుముఖం...!

- మొక్కలు నాటేందుకు అధికారుల అలసత్వం..!
- వృథా అవుతున్న ప్రజాధనం..!
- నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామ నర్సరీలో ఈ ఘటన...!
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్..!

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మొక్కలు నాటడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.పచ్చగా కళకళలాడాల్సిన మొక్కలు నర్సరీలో జీవం కోల్పోయి ఎండు ముఖం పడుతున్నాయి.తద్వారా ప్రజాధనం వృథా అవుతోంది.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామ పరిసర ప్రాంతంలో రహదారి పక్కనే ఉన్న నర్సరీని అధికారులు ఏమాత్రం లెక్క చేయడం లేదని గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.హరితహారం కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో ఒక్కో మండలానికి సుమారు లక్షల రూపాయలు వెచ్చిస్తోంది.నాటిన మొక్కలను సంరక్షించాలని ఆదేశాలు సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. ప్రధానంగా ప్రభుత్వ భూముల్లో,రోడ్లకు ఇరువైపుల ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రాణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వం చెబుతూనే ఉంది.కానీ చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభుత్వ ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయడంలేదని ఈ నర్సరీ చూస్తేనే అర్థమవుతుంది.సకాలంలో మొక్కలు నాటకపోవడంతో నర్సరీల్లోనే మొక్కలు జీవం కోల్పోతున్నాయి. వందల సంఖ్యలో మొక్కలు నర్సరీల్లోనే పెరిగి ఎండిపోవడమేంటని ఈ విషయం తెలిసిన వాళ్లు ప్రశ్నిస్తున్నారు.

మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహించటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నర్సరీలో ఎండిపోతున్నా ఒక్కో మొక్కకు సుమారు రూ.50 నుంచి రూ.100 వరకు పెంచేందుకు ఖర్చు అవుతున్న మొక్కలు నాటకుండా వదిలేయటంతో అధికారుల పనితీరు స్పష్టమవుతోందని ఆరోపిస్తున్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మొక్కలు ఎండిపోవటానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

26 Nov 2024 / Page 2
epaper.crimemirror.com



## ఎస్సీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేరేడుచర్ల పట్టణములోని బాలుర ఎస్సీ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి స్థానిక తహసీల్దార్ సైదులు, అకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ లో 49 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, తాజా కూరగాయలు,ఆహార పదార్థాలతో వంట చేయాలన్నారు. ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, ఆహారము, నీళ్లు కలుషితం కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వంట సామాగ్రిని, ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు ప్రారంభించిన సభ్యులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### దశాబ్దాల కల నెరవేరిన వెల

### బీటీ రోడ్డు ప్రారంభోత్సవం తో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు





**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం పరిధిలోని దేవత్ పల్లి గ్రామం ద్వారా సాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్భాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డు ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. నాంపల్లి మండలానికి మల్లేపల్లి దేవరకొండ పట్టణాలకు వెళ్లడానికి సాగర్ హైవే వరకు దశాబ్ద కాలంగా రోడ్డు నిర్మాణం కల్ కలగానే మిగిలిపోయి వుండే మల్లేపల్లి నాంపల్లి కి రాకపోకలకు రవాణా అసౌకర్యంగా ఉండేది... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రోడ్డుపై ప్రయాణించే పది గ్రామాల ప్రజలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన.... వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణాన్ని మంజూరు చేయించి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించారు... పనుల జాతరలో భాగంగా మంగళ వారం రోజు కొత్తగా నిర్మించిన రోడ్డు ప్రారంభించడంతో 10 గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు....ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరి స్వర్ణ కుమారి మరియు పలు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్టు పల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఏ రెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, శివారెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్లు, కంది కట్టె వెంకటేష్, పూల యాదగిరి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రంగా గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపన

### శిలాఫలకం ఏర్పాటు చేయకుండా హడావిడిగా శంకుస్థాపన

### పంచాయతీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం

### 20 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం అవుతాయని గ్రామస్తుల ఆవేదన




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మాడుగులపల్లి:** మండలం పరిధిలోని తోపుచర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి మిర్యాలగూడ నియోజకవర్గం శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి చేతులు మీదుగా మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ భవన నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా 20 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపనను పంచాయతీ రాజ్ మరియు ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తమ నిర్లక్ష్యం ధోరణిని చూపుతూ తూతూ మంత్రంగా నిర్వహించారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ నిర్మాణానికి సంబంధించి ఎన్ని లక్షల రూపాయలు మంజూరు అయ్యాయో? ఏ నిధుల నుండి మంజూరు చేశారో? కూడా ఎవరికి తెలియకుండా కనీసం ప్రోటో కాల్ ప్రకారంగా శిలాఫలకం కూడా ఏర్పాటు చేయకుండా హడావిడిగా అప్పటికప్పుడు పాత గ్రామపంచాయతీ భవనం ముందు సున్నంతో గీతలు గీసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారని విమర్శించారు.. ఇలా హడావిడిగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం వెనక అనేక అనుమానాలకు తావిస్తుందని భావిస్తున్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం ఏ ప్రదేశంలో నిర్మిస్తున్నారు అని స్థానిక నాయకులని అడిగితే తమకి కూడా తెలియదు అప్పటికప్పుడు అధికారులు ఎమ్మెల్యే వస్తున్నాడు కాబట్టి ఎక్కడో ఒకచోట శంకుస్థాపన కార్యక్రమాన్ని ముగింపు చేసి తర్వాత ఏదో ఒకచోట చేద్దాము అని సమాధానాలు ఇనిపిస్తున్నాయని అనుకుంటున్నారు. ఇలా హడావిడిగా గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన చేయడం వల్ల మంజూరైన 20 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం అవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అధికారులలో ఎలాంటి నిధుల దుర్వినియోగం ఆలోచన లేకుంటే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణా శంకుస్థాపన కార్యక్రమానికి ముందే స్థలాన్ని కేటాయించి, అక్కడ శిలాఫలకం ఏర్పాటు చేసి గ్రామంలో అందరికీ తెలిసే విధంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించాల్సిన అధికారులు ఎందుకు తూతూ మంత్రంగా హడావిడిగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు స్పందించి అధికారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

## గిరిజన గురుకుల విద్యార్థిని శైలజ మృతి పై సంచలమైన వ్యాఖ్యలు చేసిన అడ్వకేట్ వుబ్బలపల్లి నిరోష..

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** 25 రోజులుగా వెంటిలేటర్ మీద ప్రాణాలతో కొట్టుమిట్టాడిన గిరిజన గురుకుల విద్యార్థిని శైలజ మృతిని ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న కనీసం విద్యాశాఖ మంత్రిని లేకపోవడమే ఈ దుస్థితికి ప్రధాన కారమని, రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు తీవ్రవి ఇబ్బంది పడుతున్న, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు.కుమ్రంభీం జిల్లా వాంకిడి పాఠశాలలో కలుషిత ఆహారం తిని పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి అయిన విషయం తెలిసిందే.. అయితే అందులో శైలజ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో గత 25 రోజులుగా వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్న 16 సంవత్సరాల శైలజ ఈరోజు ఇవాళ మృతి చెందింది. దేశానికి దిక్సూచిగా సుపరిపాలన జరిగిన ఈ రాష్ట్రంలో కలుషిత ఆహారంతో చిన్నారులు చనిపోవడం తనను తీవ్రంగా కాలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



## నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన నాణ్యత లోపం లేకుండా నిర్మించాలి

### నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్





**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జైవీర్ సూచించారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని కన్నెకల్ గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జైవీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అంగన్వాడి భావన నిర్మాణం కొరకు 12 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం మంజరు కాగా భూమి పూజ చేసినట్లు తెలిపారు. నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని సదరు పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మోహన్, నిడమనూరు పిఎసిఎస్ డైరెక్టర్ చింతారెడ్డి భరత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాగర్ ప్రసాద్, మండల వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా, ఉన్నత లక్ష్యాలకు దగ్గరగా ఉండాలి

## మోటివేషనల్ స్పీకర్, బాసాని రమేష్




**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం, సూరారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ బాసాని రమేష్ ఆద్వర్యం లో మోటివేషన్ క్లాస్ నిర్వహించడం జరిగింది. దీనిలో బాగంగా, మోటివేషన్ స్పీకర్ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ భవిష్యత్తు ను, తామే నిర్మించుకోవాలని, తల్లితండ్రుల ను, మరియు ఉపాధ్యాయులను గౌరవించాలని, వారి అనుభవాలను, జీవిత పాఠంగా నేర్చుకొని ముందుకు సాగాలని రమేష్ సూచించారు.జీవిత సత్యాలు, నైతిక విలువలు , టైం మేనేజ్మెంట్, విద్యావిలువలు, జీవన నైపుణ్యాలు, ఆరోగ్య సూత్రాలు, మొదలగు సుగుణాలను విద్యార్థులు అలవర్చుకోవాలని, రమేష్ సూచించారు. సమాజంలో జరుగుతున్న, చెడువ్యసనాలు, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, సెల్ఫోన్ దుర్వినియోగం, చెడు స్నేహం, వంటి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.నైతిక విలువలు విద్యార్థులలో పెంపొందించే విధంగా ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని, వాటికి కావలసిన సామర్థ్యాలను పెంపొందించు కోవాలని, విద్యార్థులకు వివరించారు, ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఎ తల్లితండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి

# సాధనకు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్

## తల్లిదండ్రుల ప్రోత్సహంతో చదువులో రాణించాను

### పోటీ ప్రపంచంలో ఎవరి తక్కువ కాకుండా విద్యార్థిని, విద్యార్థులు చదువులో ఉన్నతంగా ఎదగాలి

### విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్థేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మమిల్ ఖాన్ అన్నారు . మంగళవారం ఖమ్మం త్రీ టౌన్ గాంధీ చౌక్ లోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్ నందు రోటరీక్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విద్యార్థినులకు ఏక రూప దుస్తులను అందజేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని , సమయం త్వరగా గడిచిపోతుందని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని , సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందని , దీనికి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఉదాహరణ అని అన్నారు . ఆలోచన చిన్నగా ఉంటే మనం ఇక్కడే నిలిచిపోతామని , పిల్లలు పెద్ద, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని , ప్రతి రంగంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు . మన లక్ష్య సాధనలో అనేక ఇబ్బందులు , కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని అన్నారు . తన భార్య కేరళ రాష్ట్రంలో చిన్న ప్రాంతం నుంచి వచ్చి ముందు అధ్యాపకులుగా పని చేసి ప్రస్తుతం ఇండియన్ ఫారిన్ సర్వీస్ గా పని చేస్తున్నారని , పది మందికి మంచి చేయాలనే ఆలోచనకు తన భార్య నుంచి తనకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు . సులభమైన జీవితం ఎవరికి ఉండదని , తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు . ప్రతి విద్యార్థి ఒక స్ఫూర్తి నిర్దేశించుకోవాలని , సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు . తాను చదువు కోకపోయినా బిడ్డలు చదువుకోవాలని కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు . చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని , 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు . డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు . మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు . విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని నలుగురిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మల్లాది వాసుదేవారావు , మేళ్లచెరువు వెంకటేశ్వరరావు , కె.పాపారావు , సాంబశివరావు , రవీంద్రనాథ్ , హరి శ్రీనివాస్ , సుధాకర్ రావు , ఇంటర్మీడియేట్ జిల్లా విద్యాధికారి రవిబాబు , తదితరులు పాల్గొన్నారు




## ఆర్టీఐ చట్టాన్ని సద్వినియోగించు కోవాలి వంటేపాక శ్రవణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,హైదరాబాద్:** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వంటేపాక శ్రవణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి.. వంటేపాక శ్రవణ్ కుమార్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందని ఆందోళన వ్యక్తంచేశారు. నిర్ణీత సమయం లోపు సమాచారం అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని, ఇక్కడా స్పం దన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యాపిల్ యూజర్లకు కేంద్రం హెచ్చరిక

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో.. కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ యాపిల్ వినియోగదారులను అప్రమత్తం చేసింది. ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్ వంటి వాటిని వినియోగించేవారు జాగ్రత్తగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. హ్యాకర్లు.. మీ అనుమతి లేకుండానే మొబైల్ హ్యాక్ చేసే అవకాశం ఉంది. మొబైల్ హ్యాక్ చేస్తే.. డేటా మొత్తం చోరీ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ ఉత్పత్తులను (మొబైల్స్, ట్యాబ్స్, మ్యాక్స్) ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వెల్లడించింది.యాపిల్ ఉత్పత్తులను ప్రభావితం చేసే రెండు బలహీనతలను గుర్తించింది. అవి ఎగ్జిక్యూషన్ వల్నరబిలిటీ 44308), క్రాస్-సైట్ స్క్రిప్టింగ్ వీటిని వాడుకొని సైబర్ నేరగాళ్లు మీ మొబైల్స్ హ్యాక్స్ చేస్తారు. 18.1.1కి ముందున్న యాపిల్ ఐఓఎస్, ఐప్యాడ్ఓఎస్ వెర్షన్స్.. అలాగే 17.7.2కి ముందు యాపిల్ ఐఓఎస్, ఐప్యాడ్ఓఎస్ వెర్షన్స్.. 15.1.1కి ముందు వెర్షన్స్ అయిన యాపిల్ మ్యాక్ఓఎస్ సుక్వోయా, 2.1.1కి ముందున్న యాపిల్ విజన్ఓఎస్, 18.1.1కి ముందు ఉన్న యాపిల్ సఫారీ ఉత్పత్తులను హ్యాకర్స్ సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది.




## నెట్‌వర్క్ సమస్యకు చెక్.. టెలికాం సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు

ఏ సిమ్ కార్డు తీసుకున్నా.. దేశంలోని ఏదో ఒక మూల తప్పకుండా నెట్‌వర్క్ సమస్య అనేది తెలెత్తుతుంది. దీనిని నివారించడానికి టెలికాం కంపెనీలకు 'టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' కీలక ఆదేశాలను జారీ చేసింది. టెలికాం సంస్థలు తమ వెబ్‌సైట్‌లలో తప్పకుండా.. జియో స్పేషియల్ కవరేజ్ మ్యాప్‌లను చూపించాలని ట్రాయ్ ఆదేశించింది. అంటే తమ నెట్‌వర్క్ ఏ ప్రాంతం వరకు విస్తరించి ఉందనేది ఈ మ్యాప్ ద్వారా తెలుస్తుంది. దీన్ని బట్టి యూజర్ ఏ సిమ్ కొనుగోలు చేయాలనేది నిర్ణయించుకుంటాడు. దీని వల్ల యూజర్లు నెట్‌వర్క్ సమస్యను ఎదుర్కోవాల్సిన అవసరం లేకుండా పోతుంది.కొత్త నిబంధనల ప్రకారం.. టెలికాం సంస్థలకు సంబంధించిన 2జీ, 3జీ, 4జీ, 5జీ సర్వీసులు కూడా వెబ్‌సైట్‌లలో వెల్లడించాల్సి ఉంది. దీంతో వినియోగదారుడు ఏ సర్వీస్ ఎంచుకోవాలి.. తాను ఏ సర్వీస్ పరిధిలో ఉన్నాడు, అంతరాయం లేకుండా మొబైల్ ఉపయోగించడానికి ఉత్తమమైన నెట్‌వర్క్ ఏది అనే అన్ని వివరాలను సిమ్ కొనుగోలు చేయడానికి ముందే తెలుసుకోవచ్చు.ట్రాయ్ ఆదేశించిన ఈ కొత్త మార్గదర్శకాలు యూజర్లకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.



## ఆ రంగంలో హైదరాబాద్ టాప్: ఆ తరువాతే అన్నీ..

భారతదేశంలో విభిన్న రంగాల్లో (ఆర్థిక పరిస్థితులు, రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాలు, పాలన) వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన నగరాల జాబితాను నైట్ ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్, ఆర్థిక రంగంలో బెంగళూరు, పాలన, మౌలిక సదుపాయాలలో ఢిల్లీ మొదటి స్థానంలో ఉన్నాయి. రియల్ ఎస్టేట్ విభాగంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. ఆ తరువాత బెంగళూరు, ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, చెన్నై ఉన్నాయి. హైదరాబాద్‌లో అపార్ట్మెంట్లకు, ఇతర స్థలాలకు మంచి డిమాండ్ ఉంది. గతంలో పోలిస్తే ఇక్కడ ధరలు కూడా 11 శాతం పెరిగాయి.?ఆర్థిక పరిస్థితుల పరంగా బెంగళూరు మొదటి స్థానంలో ఉంది. ఆ తరువాత హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్ ఉన్నాయి. అత్యధిక శ్రామిక శక్తి కలిగిన నగరాల్లో బెంగళూరు టాప్‌లో ఉంది. బెంగళూరులో వ్యాపార కార్యకలాపాలు అధికంగా జరుగుతాయి. భౌతిక మౌలిక సదుపాయాల విషయానికి వచ్చేసరికి హైదరాబాద్ రెండో స్థానంలోనూ.. ఢిల్లీ మొదటి స్థానంలో ఉంది. ఆ తరువాత ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై ఉన్నాయి. భారతదేశపు అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగి ఢిల్లీ మెట్రో రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 68 లక్షల కంటే ఎక్కువే. ఇక చివరిగా పాలన విషయానికి వస్తే.. ఈ విభాగంలో కూడా ఢిల్లీ మొదటి స్థానంలో ఉంది. ఆ తరువాత స్థానాల్లో హైదరాబాద్, అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై ఉన్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188



## అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరిన కోచ్ గౌతం గంభీర్

పెర్త్: భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్ ఆస్ట్రేలియా పర్యటన నుంచి ఆకస్మికంగా స్వదేశానికి బయలుదేరారు. కుటుంబసభ్యులతో కలిసి ఇవాళ ఆయన ఇండియాకు రిటర్న్ అయ్యారు. అత్యవసరమైన వ్యక్తిగత కారణాలతో గంభీర్.. స్వదేశానికి బయలుదేరినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 6వ తేదీన అడిలైడ్‌లో జరగనున్న రెండవ టెస్టుకు ముందు.. మళ్లీ గంభీర్ జట్టుతో కలవనున్నట్లు బీసీసీఐ వర్గాల ద్వారా వెల్లడైంది. నవంబర్ 30 నుంచి కేన్‌బెరాలో జరగనున్న వార్మప్ మ్యాచ్‌కు దూరం కానున్నారు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో బుమ్రా నేతృత్వంలోని ఇండియన్ జట్టు భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆ జట్టు పెర్త్ నుంచి కేన్‌బెరా బయలుదేరుతుంది. అక్కడ ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఇచ్చే ప్రత్యక విందులో భారత జట్టు క్రికెటర్లు పాల్గొంటారు. ఇక రెండవ టెస్టు మ్యాచ్ డే అండ్ నైట్ గేమ్ కావడంతో.. భారత జట్టు ఆ మ్యాచ్ కన్నా ముందే ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆడనున్నది. రెండో టెస్టు కోసం పింక్ కలర్ కోకాబురా బంతిని వాడనున్నారు. ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టుతో జరిగే మ్యాచ్‌కు భారత్ సిద్దమైంది. ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టుకు జాక్ ఎడ్వర్డ్స్ నాయకత్వం వహిస్తున్నాడు. ఆ జట్టు పూర్తిగా యువకులతో నిండి ఉన్నది. స్కాట్ బోలాండ్, మాథ్యూ రెన్‌షా కూడా ఆ జట్టులో ఉన్నారు. అనధికార మ్యాచ్ కావడం వల్ల.. రెండు జట్లూ బ్యాటింగ్, బౌలింగ్ చేసే రీతిలో ప్రాక్టీస్ గేమ్ కొనసాగనున్నది.

# ఐపీఎల్ 2025 వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లు

### వార్నర్, శార్దూల్, బెయిర్‌స్టో..



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జరగనున్న ఐపీఎల్ సీజన్‌కు చెందిన ఆటగాళ్ల వేలం ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన వేలం ఈవెంట్‌లో 577 ఆటగాళ్లను షార్ట్ లిస్టు చేశారు. కానీ చాలా మంది మేటి క్రికెటర్లను.. ఏ ఫ్రాంచైజీ కూడా కొనలేదు. బ్యాటర్లు, బౌలర్లు, ఆల్‌రౌండర్లు, వికెట్ కీపర్లు ఆ జాబితాలో ఉన్నారు. వేలంలో అమ్ముడుపోని బ్యాటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్‌సన్, పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్ ఉన్నారు. ఈ టాప్ బ్యాటర్లు గతంలో ఓసారి తమ ఫ్రాంచైజీలకు విజయాలను అందించారు. కానీ ఈసారి మాత్రం ఏ జట్టు కూడా ఆసక్తి చూపలేదు. అమ్ముడుపోని బ్యాటర్ల జాబితాలో వార్నర్, అన్‌మోల్‌ప్రీత్ సింగ్, యశ్ దుల్, కేన్ విలియమ్‌సన్, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్, మాధవ్ కౌశిక్, పుక్‌రాజ్ మాన్, ఫిన్ అలెన్, డీవాల్డ్ బ్రెవిస్, బెన్ డకెట్, బ్రాండన్ కింగ్, పాథుమ్ నిస్సంక, స్టీవ్ స్మిత్, సచిన్ దాస్, సల్మాన్ నజర్, లూయిస్ డూ ప్లోయ్, శివాలిక్ శర్మ ఉన్నారు.


ఇక బౌలర్ల జాబితాలో అనేక మంది ఉన్నారు. ఐపీఎల్ టోర్నీలోనే అత్యధిక వికెట్లు తీసిన పీయూష్ చావ్లాను కూడా ఏ జట్టూ కొనలేదు. ముస్తాఫిజుర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, కార్తిక్ త్యాగి, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. వకార్ సలామ్‌కేలీ, విజయకాంత్ వియాస్‌కాంత్, అకీల్ హుసేన్, అదిల్ రషీద్, కేశవ్ మహారాజ్, సకీబ్ హుస్సేన్, విద్వాత్ కావేరప్ప, రాజన్ కుమార్, ప్రశాంత్ సోలంకి, జాతవేద్ సుబ్రమణియన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్, ఉమేశ్ యాదవ్, రిషాద్ హుస్సేన్, రాఘవ గోయల్, యశ్వంత్, రిచర్డ్ గ్లీసన్, అల్జరీ జోసెఫ్, లూక్ వుడ్, అర్పిత్ గులేరియా, జేసన్ బెహరెండాఫ్, శివం మావి, నవదీప్ సైనీ, దివేశ్ శర్మన్, దిల్షాన్ మధుశంక, ఆడమ్ మిల్నీ, రూర్కీ, లాన్స్ మోరిస్, ఓలీ స్టోన్, కైల్ జేమీసన్, క్రిస్ జోర్డన్ ఉన్నారు.

చాలా మంది ఆల్‌రౌండర్లకు కూడా మొండిచెయ్యి చూపించారు. టీ20 క్రికెట్‌లో ప్రస్తుతం ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ రావడంతో.. ఆల్‌రౌండర్ పాత్ర తగ్గినట్లు తెలుస్తోంది. శార్దూల్ థాకూర్‌ను ఏ జట్టు కూడా కొనలేదు. ఉత్కర్ష్ సింగ్, డారిల్ మిచెల్, రిషి ధావన్, శివం సింగ్, అట్కిన్‌సన్, సికందర్ రాజా, కైల్ మేయర్స్, మాథ్యూ షార్ట్, మైకేల్ బ్రేస్‌వెల్, అబ్దుల్ బాసిత్, ప్రిటోరియస్, రోస్టన్ చేజ్, నాతన్ స్మిత్, సంజయ్ యాదవ్, ఉమంగ్ కుమార్, దిగ్విజయ్ దేశ్‌ముక్ ఉన్నారు.

మేటి వికెట్ కీపర్ జానీ బెయిర్‌స్టోను ఈసారి ఏ జట్టు ఖరీదు చేయలేదు. వేలంలో అనేక మంది వికెట్ కీపర్లు కూడా మిస్సయ్యారు. ఉపేంద్రయాదవ్, శాయ్ హోప్, కేఎస్ భరత్, అలెక్స్ కేరీ, అరావలీ, హర్విక్ దేశాయ్, జోష్ ఫిలిప్, చేతన్, తేజస్వి దహియా ఆ లిస్టులో ఉన్నారు. అయితే అమ్ముడుపోని ఆటగాళ్లకు చివరకు ఓ ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ టోర్నీ సమయంలో ఎవరైనా గాయపడ్డా లేక తప్పుకున్నా.. వారి స్థానంలో ఈ క్రికెటర్లను తీసుకునే అవకాశం ఉంటుంది. రిషబ్ పంత్ అత్యధికంగా 27 కోట్లకు అమ్ముడుపోయిన విషయం తెలిసిందే. అతన్ని లక్నో జట్టు సొంతం చేసుకున్నది.

## ఐపీఎల్ వేలంలో నీతా ఫ్యాషన్ సెన్స్..

### ఆమె ధరించిన ప్యాంట్‌సూట్ ధర ఎంతో తెలుసా..?



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ.. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ఆ సంపన్నుడి సతీమణి నీతా అంబానీ ఆ రేంజ్‌కు తగ్గట్లే ఉంటుంది. ఎక్కడా ఆమె వైభవం తగ్గదు. రిచ్‌నెస్‌కు కేరాఫ్ అడ్రస్ ఆమె. ఈవెంట్లకు తగ్గట్టు కట్టూబొట్టుతో ఆకట్టుకుంటుంటుంది. పూజా, వివాహాది కార్యక్రమాలకు సంప్రదాయ చీరకట్టులో దర్శనమిచ్చే నీతా.. బిజినెస్ ఈవెంట్లలో అందుకు తగ్గట్టు దుస్తులను ధరిస్తుంటారు. బాలీవుడ్ సినీ సెలబ్రిటీలకు తీసిపోని రీతిలో ఫ్యాషన్‌ను ప్రదర్శిస్తుంటారు. తాజాగా దుబాయ్‌లోని జెడ్డా వేదికగా జరుగుతున్న ఐపీఎల్ వేలం 2025లో మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రదర్శించారు. నీతా అంబానీ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యజమాని అన్న విషయం తెలిసిందే. వేలం తొలిరోజు కార్యక్రమంలో నీతా అంబానీ ఖరీదైన సూట్‌లో ఎంతో హుందాగా దర్శనమిచ్చారు. మెటాలిక్ థ్రెడింగ్‌తో రూపొందించిన నేవీ బ్లూ సూట్‌ను ధరించి ఆకర్షణీయంగా కనిపించారు. వీటితోపాటు సన్ గ్లాసెస్, ఆకర్షణీయమైన డైమండ్ చెవిపోగులు, ప్రత్యేక ఉంగరాన్ని ధరించి వచ్చారు. ఆమె ధరించిన వాచ్, హీల్స్ కూడా ప్రత్యేకంగా అనిపించాయి. ఆమె చేతిలో విలాసవంతమైన ఒక హ్యాండ్‌బ్యాగ్ కూడా కనిపించింది. అయితే, ఐపీఎల్ వేలం ఈవెంట్‌లో నీతా ధరించిన ప్యాంట్‌సూట్ ధర ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 'మజే' బ్రాండ్‌కు చెందిన ఈ ప్యాంట్‌సూట్ ధర 950 డాలర్లు అని తెలిసింది. అంటే మన భారత కరెన్సీలో రూ.78వేలు అన్నమాట. ఇందులో బ్లేజర్ ధరే ఏకంగా 565 డాలర్లుగా ఉంది. అంటే రూ.47 వేలు అన్నమాట. ఇక ప్యాంట్ ధర 385 డాలర్లు.. అంటూ ఇండియన్ కరెన్సీలో దాదాపు రూ.31 వేలు. ఈ డ్రెస్ ప్రైజ్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

## వెంకటేశ్ అయ్యర్, నరైన్ కాదు..
# కేకేఆర్ కెప్టెన్‌గా అతడే!?

ఐపీఎల్-2025 మెగా వేలం ముగిసింది. ఈ మెగా వేలంలో మొత్తం 10 ఫ్రాంచైజీలు తమకు కావల్సిన ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. ముఖ్యంగా కెప్టెన్‌లు రిటైన్ చేసుకోలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, ఆర్సీబీ ఫ్రాంచైజీలు మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఢిల్లీ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ బాధ్యతలు చేపట్టే అవకాశముండగా.. పంజాబ్ కింగ్స్ సారథిగా శ్రేయస్ అయ్యర్ ఎంపిక కావడం దాదాపు ఖారారైంది. అదే విధంగా లక్నో సూపర్ జెయింట్స్ నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నట్లు ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. కానీ కేకేఆర్, ఆర్సీబీ పరిస్థితులు వేరు. తొలుత ఆర్సీబీ రాహుల్‌ను సొంతం చేసుకుని తమ జట్టు పగ్గాలు అప్పగిస్తుందని అంత భావించారు. మరోవైపు కేకేఆర్ రిషబ్ పంత్‌పై కన్నేసిందని వార్తలు వినిపించాయి. కానీ వేలంలో ఈ రెండూ జరగలేదు. దీంతో ఈ రెండు ఫ్రాంచైజీల కెప్టెన్లగా ఎవరు ఎంపిక అవుతారని అభిమానుల ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

**కేకేఆర్ కెప్టెన్‌గా రహానే..!**

అయితే కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా వెటరన్ అజింక్య రహానే బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. తమ జట్టు పగ్గాలను రహానే అప్పగించాలని కేకేఆర్ మేనేజ్‌మెంట్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే వేలంలో ఆఖరి నిమిషంలో అజింక్య రహానేను కోల్‌కతా కొనుగోలు చేసినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. తొలి రోజు వేలంలోకి వచ్చిన రహానేను దక్కించుకునేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. కానీ రెండో రోజు వేలంలో ఆఖరి రౌండ్‌లో కనీస ధర రూ.1.75 కోట్లకు నైట్ రైడర్స్ కైవసం చేసుకుంది. కాగా కేకేఆర్ జట్టులో సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ వంటి ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు ఉన్నారు. వీరిద్దరూ గత కొన్ని సీజన్లగా కోల్‌కతాకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అయితే వీరిద్దరూ కెప్టెన్సీ రేసులో ఉన్నప్పటకి కేకేఆర్ ఫ్రాంచైజీ మాత్రం రహానే వైపే మొగ్గు చూపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను ఏకంగా రూ.23.75 కోట్ల భారీ ధర వెచ్చించి మరి తిరిగి కేకేఆర్ సొంతం చేసుకుంది. దీంతో అతడికే కేకేఆర్ తమ జట్టు పగ్గాలు అప్పగిస్తుందని ఊహాగానాలు మొదలయ్యాయి. కానీ అతడి కెప్టెన్‌గా అనువభవం లేనుందన కేవలం ఆల్‌రౌండర్‌గానే కొనసాగనున్నట్లు సమాచారం. కాగా రహానే గతంలో కేకేఆర్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు.



GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?

## కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

# ఇజ్రాయెల్‌పై 250 రాకెట్స్ ప్రయోగించిన హెజ్బొల్లా..

## ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత

**గాజా, (క్రైమ్ మిర్రర్):** ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత మోగుతోంది. తాజాగా హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్‌పై రాకెట్స్ వర్షం కురిపించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 250 రాకెట్స్‌ను ఇజ్రాయెల్‌పైకి ఎక్కుపెట్టింది. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ చరిత్రలో ఇదొక అతిపెద్ద దాడిగా ఆ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిన ఇజ్రాయెల్.. అక్కడ వరుస దాడులతో హమాస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. హమాస్ అనుబంధ సంస్థ అయిన హెజ్బొల్లాను కూడా అంతమొందించేందుకు ఇజ్రాయెల్ కంకణం కట్టుకున్నట్లు యుద్ధం చేస్తోంది. అందులో భాగంగానే హెజ్బొల్లా మిలిటెంట్స్‌కు గట్టి పట్టున్న దక్షిణ బేరూట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో డజన్ల కొద్ది పౌరులు చనిపోయారు. భారీ అంతస్తుల భవనాలు నేలకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి సంఖ్య ఎంతో కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. హెజ్బొల్లాకు స్థావరాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడికి హెజ్బొల్లా ప్రతీకారంతో రగిలిపోయింది. ఇక సమయం వృథా చేసి లాభం లేదనే నిర్ణయానికొచ్చిన హెజ్బొల్లా మిలిటెంట్స్... ఈసారి గోడౌన్లోంచి రాకెట్స్ బయటికి తీశారు. ఒకదాని తరువాత మరొకటి అన్నట్లు ఏకకాలంలో ఇజ్రాయెల్‌లోని నాలుగు లక్ష్యాలను టార్గెట్ చేస్తూ 250 రాకెట్స్‌ను ప్రయోగించారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని అష్దాదా నేవల్ బేస్ లక్ష్యంగా హెజ్బొల్లా ఈ మిస్సైల్స్ దాడి జరిపింది. వెంటనే టెల్ అవివ్‌లోని మిలిటరీ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని అడ్వాన్స్‌డ్ రాకెట్స్ ప్రయోగించింది. అదే సమయంలో నగరానికి మరో వైపున ఉన్న గ్లిలాట్ ఆర్మీ ఇంటెలిజెన్స్ స్థావరంపై కూడా రాకెట్స్ గురిపెట్టింది. హెజ్బొల్లా వైపు నుండి 250 రాకెట్స్ దాడి జరిగినట్లుగా ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు కూడా అంగీకరించాయి. హెజ్బొల్లా చేసిన మిస్సైల్స్ దాడుల్లో ఇదే అతిపెద్ద దాడిగా ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. హెజ్బొల్లా ప్రయోగించిన రాకెట్స్‌లో కొన్నింటిని ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ విజయవంతంగా తిప్పికొట్టింది. ఇంకొన్ని రాకెట్స్ సెంట్రల్ ఇజ్రాయెల్‌పై పడ్డాయి. ఈ రాకెట్స్ ఎటాక్‌లో కొన్ని ఇళ్లు ధ్వంసమైనట్లుగా అసోసియేటెడ్ ప్రాన్స్ ప్రెస్ వెల్లడించింది. ఇంకొన్ని రాకెట్స్ ఏకంగా ఇజ్రాయెల్‌కి అతి ముఖ్యమైన టెల్ అవీవ్ నగరం వరకు చేరుకున్నాయని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇక్కడ కూడా రాకెట్స్ దాడిలో కొన్ని భవనాలు శిథిలమైనట్లు తెలుస్తోంది. ఏడుగురు గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు చెబుతున్నాయి. తాజా దాడులకంటే కొద్ది రోజుల ముందే హెజ్బొల్లా వైపు నుండి ఇజ్రాయెల్‌కు కాల్పుల విరమణకు ఒక ప్రతిపాదన వెళ్లింది. కానీ ఇజ్రాయెల్ అప్పుడు ఆ ప్రతిపాదనను లైట్ తీసుకుంది. అయితే, ఇటీవలే నెదర్లాండ్స్‌లోని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఇజ్రాయెల్ మాజీ డిఫెన్స్ చీఫ్ గల్లంట్ యోవ్‌కు కూడా ఈ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. యుద్ధం పేరుతో లెబనాన్ గడ్డపై బెంజమిన్ నెతన్యాహు, గల్లంట్ సాగించిన మారణకాండను ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు తప్పుపట్టింది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు చేసిన ఈ వ్యాఖ్యలతో ప్రపంచ దేశాల ముందు నెతన్యాహు ఒక దోషిలా నిలబడాల్సి వచ్చింది. హెజ్బొల్లా ప్రయోగించిన 250 రాకెట్స్ దాడి తరువాత తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని కాల్పుల విరమణ ఒప్పందానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినట్లు సీఎన్ఎన్ తెలిపింది. అయితే, ఈ కాల్పుల విరమణకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ఇజ్రాయెల్ తమ ఆధీనంలోకి తీసుకున్న భూభాగాన్ని తిరిగి ఇచ్చేందుకు బెంజమిన్ నో చెప్పినట్లు తెలుస్తోంది.

# పాకిస్థాన్‌లో హింసాత్మకంగా నిరసనలు

## ఆరుగురు భద్రతా సిబ్బంది మృతి

## ఆర్మీకి షూట్? ఎట్ సైట్ ఆర్డర్స్

**ఇస్లామాబాద్, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్ -ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి విడుదల చేయాలంటూ ఆ పార్టీ మద్దతుదారులు చేపట్టిన భారీ నిరసన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు పారామిలిటరీ సిబ్బంది, ఇద్దరు పోలీసులు మృతి చెందారు. దాదాపు 100మంది సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారు. నిరసనలు హింసాత్మకంగా మారడం వల్ల, రాజధాని ఇస్లామాబాద్ ప్రాంతంలో ప్రభుత్వం భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసింది. కనిపిస్తే కాల్చేయమని ఆర్మీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ముందు జాగ్రత్తగా రాజధాని ఇస్లామాబాద్?లోని విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించారు. మంగళవారం కూడా పీటీఐ మద్దతుదారుల నిరసనలు కొనసాగుతున్నాయి. ఇస్లామాబాద్, రావల్పిండికి వెళ్లే ప్రధాన రహదారులను మూసివేసిన ప్రభుత్వం, పెద్దఎత్తున భద్రతబలగాలను మోహరించింది. ఆయా నగరాలకు వెళ్లే రైళ్లు, మెట్రో బస్సుల సర్వీసులను కూడా నిలిపివేసింది. ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకున్న పోలీసులపై ఆందోళనకారులు దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురు భద్రతాసిబ్బంది మృతి చెందారు. మరోవైపు పంజాబ్ ప్రావిన్స్‌లో ఒక పోలీసు అధికారి మరణించగా, మరో 119మంది తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. 22 పోలీసు వాహనాలకు నిప్పంటించారని చెప్పారు. ఆందోళనకారుల్లో నలుగురు మృతి చెందినట్లు ప్రకటించారు. ఇమ్రాన్ భార్య బుష్రాబీబీ నేతృత్వంలో ఆదివారం మొదలైన నిరసన ప్రదర్శన ఇస్లామాబాద్ చేరింది. ఇమ్రాన్ జైలు నుంచి విడుదలయ్యాకే తాము ఇంటికి వెళ్తామంటూ ఆయన భార్య బుష్రాబీబీ పేర్కొనటం వల్ల పీటీఐ శ్రేణులు బ్యారికేడ్లను దాటుకొని ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించారు. ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. దీంతో ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జీ చేస్తున్నట్లు తెలిపారు.

# పిఠాపురంకు ఆర్వోబీ, ఏపీలో ఏఐఐబీ ప్రాజెక్టులు పొడిగించాలి

**కేంద్ర మంత్రులకు పవన్ విజ్ఞప్తి**

**పర్యాటక ప్రాజెక్టులకు సాయం చేయాలని వినతి**

**ఢిల్లీలో జనసేనాని బిజీబిజీ**



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీలో బిజీబిజీగాగా ఉన్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. పిఠాపురంలో ఆర్వోబీ, రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు రుణం గడువును 2026వరకు పొడిగించాలని కోరారు. పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో సామర్లకోట %-% ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం ఉందని, సత్వరమే ఈ ఆర్వోబీని మంజూరు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రికి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పలు రైల్వే ప్రాజెక్టులు, ప్రజల అవసరాల గురించి చర్చించారు. 'పిఠాపురం పట్టణ పరిధిలోని %ఎ-ఎ% సెక్షన్‌లో, సామర్లకోట-ఉప్పాడ రోడ్డులో రైల్వే కి.మీ 640/30-32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431కి బదులుగా ఆర్‌ఓబీ అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిరంతరంగా ఉండే ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి, ఆ ప్రాంతంలో రోడ్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఈ మౌలిక సదుపాయాల కల్పన చాలా అవసరం. ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి 'గతి శక్తి' కార్యక్రమం ద్వారా మంజూరు చేయాల'ని కోరారు. అదే విధంగా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాలుగు ముఖ్యమైన రైళ్లకు పిఠాపురం రైల్వే స్టేషన్లో హాల్ట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్ ప్రెస్, నాందేడ్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, విశాఖపట్నం- సాయి నగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్, ఏపీ ఎక్స్ ప్రెస్ (విశాఖపట్నం - న్యూఢిల్లీ)కి పిఠాపురంలో హాల్ట్ అవసరమని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం సందర్భంగా %-% లాతూరు ప్రజలు చేసిన విన్నపాన్ని రైల్వే శాఖ మంత్రి ముందు ఉంచారు. లాతూరు నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని తెలుపుతూ ఈ ప్రతిపాదనపై పరిశీలన చేయాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పవన్ సమావేశమయ్యారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐఐబీ రుణంలో వెసులుబాట్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్‌ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ %c% ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 31 డిసెంబర్ 2026 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో మార్పుల కోసం విన్నవించారు. ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 31 డిసెంబర్, 2024 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదని రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరారు. డిసెంబర్ 2026 వరకు ప్రాజెక్ట్ పొడిగింపు ఇవ్వాలని కోరారు. నిధుల చెల్లింపుల విధానంలో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న 70% (%ూ××ద%) :30 % o పన్నులు (%ూూ% ప్రభుత్వం) విధానం నుంచి 90% (%ూ××ద%) :10% (%ూ% ప్రభుత్వం) మార్పు చేసి.. 455 మిలియన్ %ఖూ% డాలర్ల (అంటే రూ. 3834.52 కోట్లు) బ్యాంక్ ఒప్పుకొన్న మేరకు వాటాను కొనసాగిస్తూ నిధుల విడుదలను మార్పును పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జల జీవన్ మిషన్ (జె.జె.ఎం.) యొక్క నిజమైన స్ఫూర్తిని సాధించాలంటే... బోరు బావులపై ఎక్కువగా ఆధారపడకుండా.. దీర్ఘకాలిక, నిలకడతో ఉన్న వనరుల నుంచి నీటిని సేకరించడం చాలా కీలకం. ఆ దిశగా ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఢిల్లీలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జె.జె.ఎం. అమలుపై చర్చించారు. '2019–2024 మధ్య అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల చేసిన సర్వే ద్వారా పలు సమస్యలను గుర్తించామ'ని కేంద్ర మంత్రికి తెలిపారు.

# తరుముకొస్తున్న పెను తుఫాను..

## ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

## ఏపీలో 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీని వానలు ఇప్పట్లో వదిలేలా లేవు. చలికాలం ప్రారంభమైనా వానల జోరు తగ్గడం లేదు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. ఇది ఆదివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది పశ్చిమ నుంచి వాయవ్య దిశగా కదులుతుంది. క్రమంగా బలపడుతూ దక్షిణ బంగాళాఖాతంలో సోమవారం నాటికి వాయుగుండంగా మారనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో తుపాను సంభవించే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో బుధవారం నుంచి శనివారం వరకు కోస్తా జిల్లాలో ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలుతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో వాతావరణ కేంద్రం రైతులు, జన సామాన్యాన్ని అప్రమత్తం చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతూ బుధవారం (నవంబర్ 27) సాయంత్రానికి తమిళనాడు నుంచి శ్రీలంక తీరాలు వైపు వెళ్లనుంది. అక్కడ శ్రీలంక సమీపంలో తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించారు. ఇక వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాల్లో సోమవారం నుంచి వర్షాలు కురవనున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెల్పింది. వాయు గుండం ప్రభావంతో నవంబర్ 27నుంచి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు సూచించింది. అటు రాయలసీమ జిల్లాలో చెదురుమదురు వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం

**రోడ్డు పక్కన గుడారాలను ఢీకొట్టిన ట్రక్కు**

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**త్రిసూర్, (క్రైమ్ మిర్రర్):** కేరళలోని త్రిసూర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వల్లాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రోడ్డు పక్కన నివసిస్తున్న సంచార జాతుల గుడారాలను వేగంగా వచ్చిన ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. లారీ ఢీకొన్న ఘటనలో గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఘటనపై సమాచారం ఇస్తూ, గాయపడిన ఐదుగురిని త్రిసూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్చామని, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. పిల్లల్లో ఒకరికి ఏదాదిన్నర కాగా మరొకరికి నాలుగేళ్లు. మృతులంతా తమిళనాడు వాసులుగా గుర్తించారు. ఈ ఘటనకు కారణమైన లారీ డ్రైవర్, క్లీనర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

# మూడు రాజ్యసభ సీట్లకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ సీట్లకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన ఉప సంహరణ , డిసెంబర్ 20న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్, అదేరోజు లెక్కింపు ఉంటుందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మూడు నెలల అనంతరం వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు విదుదల వారీగా పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి రాజీనామా పత్రాలను రాజ్యసభ స్పీకర్‌కు అందజేశారు. దీంతో ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. అనంతరం వెంకటరమణ, బీద మస్తాన్‌రావు టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరగా కృష్ణయ్య తటస్థంగా ఉన్నారు.

# వైఎస్ జగన్‌పై ఏసీబీకి ఫిర్యాదు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు చక్రవర్తి ఈ మేరకు మంగళవారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగన్‌కు రూ. 1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపించారు. సెకీతో అదానీ కంపెనీ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై విచారణ జరపాలని ఆయన కోరారు. జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చినట్లు అమెరికా విచారణలో తేలిందని వెల్లడించారు. ఒప్పందానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి : షర్మిల**

అదానీతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అక్రమ డీల్‌తో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం రూ.1.50 లక్షల కోట్లు అని.. ఈ డీల్‌ను వెంటనే రద్దు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి సుదీర్ఘ లేఖను రాశారు. అదానీతో జగన్ చేసుకున్నది అక్రమ ఒప్పందం అని షర్మిల ఆరోపించారు. దీనివల్ల 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం 1.50 లక్షల కోట్లు అని అన్నారు.



## శోభితతో జీవితాన్ని పంచుకునేందుకు ఎదురుచూస్తున్నా: నాగచైతన్య

హైదరాబాద్: తనకు కాబోయే సతీమణి, నటి శోభితా ధూళిపాళ్ల ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నటుడు నాగచైతన్య తన జీవితంలో ఏర్పడిన వెలితిని ఆమె పూర్తి చేస్తుందన్నారు. ఆమెతో జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆరంభించేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నానని తెలిపారు. “మా పెళ్లి చాలా సింపుల్, సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈవేడుకల్లో ఆర్భాటాలకు తావులేదు. ఉత్సాహంగా పనులు జరుగుతున్నాయి. గెస్ట్ లిస్ట్, పెళ్లికి సంబంధించిన ఇతర విషయాలను ఇద్దరం కలిసి నిర్ణయిస్తున్నాం. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ మా కుటుంబానికి ఎంతో ప్రత్యేకం. స్టూడియోలోని తాతగారి విగ్రహం ఎదురుగా మా పెళ్లి జరగనుంది. ఆయన ఆశీస్సులు మాపై ఎప్పుడూ ఉండాలనే ఉద్దేశంతో ఇరు కుటుంబాలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ఆమెతో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా. తనతో నేనెంతగానో కనెక్ట్ అయ్యా. తను నన్ను బాగా అర్థం చేసుకుంది. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని తను పూడుస్తుందని నమ్ముతున్నా” అని ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. నాగచైతన్య - శోభితా ధూళిపాళ్ల వివాహం డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరగనుంది. ఇరు కుటుంబాల పెద్దలు, ఆత్మీయుల సమక్షంలో ఈ వేడుక జరగనుందని టాక్. ఈ పెళ్లి గురించి ఇటీవల నాగార్జున స్పందించారు. “కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీ ప్రముఖులు మొత్తం 300 మందిని పిలవాలని అనుకుంటున్నాం. స్టూడియోలో అందమైన సెట్‌లో వీళ్ల పెళ్లి జరగనుంది. అలాగే పెళ్లి పనులు కూడా వాళ్లిద్దరే చేసుకుంటామన్నారు” అని అన్నారు. రిసెప్షన్ వివరాలను త్వరలో తెలుపుతామని అన్నారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఆగస్టు 8న వీరి నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. నాగచైతన్య ప్రస్తుతం ‘తండేల్’ కోసం వర్క్ చేస్తున్నారు. చందు మొండేటి దర్శకుడు. సాయిపల్లవి కథానాయిక. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది.



## నా మాజీ కోసం ఖరీదైన గిఫ్ట్‌లు కొన్నా: సమంత

హైదరాబాద్: ‘సిటడెల్ హనీ బన్నీ’ ప్రమోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్‌తో కలిసి సరదా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు సమంత ‘స్పైసీ రాపిడ్ ఫైర్’లో ఎదుటి వ్యక్తి అడిగిన ప్రశ్నకు ఇష్టమైతే సమాధానం చెప్పొచ్చు. లేదంటే పచ్చిమిర్చి తినాల్సి ఉంటుంది. “అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేని కోసం ఖర్చుపెట్టారు?” అని వరుణ్ ధావన్ ప్రశ్నించగా.. “నా మాజీకి ఇచ్చిన ఖరీదైన కానుకులు” అని బదులిచ్చారు సమంత. “ఎంత ధర ఉంటుంది?” అని అడగ్గా.. “కాస్త ఎక్కువే.. ఇక కొనసాగిద్దాం” అంటూ ముగించారు. అయితే.. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ఎవరి గురించి ఇలా మాట్లాడారు..? అని చర్చించుకుంటున్నారు. ఇక ఈ రాపిడ్ ఫైర్‌లో “ఇక్కడికి రావడానికి ముందు మీరు ఎవరికి మెసేజ్ చేశారు? ఆ సందేశాన్ని పైకి చదివి వినిపిస్తారా ?” అని వరుణ్ ప్రశ్నించగా.. బదులు చెప్పడానికి ఇష్టపడని సామ్ పచ్చిమిర్చి తిన్నారు. “హనీ బన్నీ షూట్ సమయంలో నా గురించి ఎవరితోనైనా గాసిప్స్ చెప్పావా?” అని అడగ్గా.. “లేదు. ఏదైనా అంటే నీతో డైరెక్ట్‌గా చెప్పేదాన్ని” అని చెప్పారు. ఇదే ప్రశ్నకు వరుణ్ స్పందిస్తూ.. “నేను, రాజ్ అండ్ డీకే.. నీ గురించి ఎక్కువగా గాసిప్స్ మాట్లాడుకునేవాళ్లం” అని నవ్వులు పూయించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘సిటడెల్: హనీ బన్నీ’ (%జట్ఘుసవశ్రీ: ఎశీఅవవ దీబఅఅఱ%) సిద్ధమైంది. రాజ్ అండే డీకే దీనిని తెరకెక్కించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సమంత, వరుణ్ ధావన్ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో ప్రసారమతుండగా.. 150 దేశాల్లో టాప్‌లో ఉంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించడం పట్ల దర్శకులు ఆనందం వ్యక్తం చేశారు. దీనివెనక ఎంతోమంది కృషి ఉందని తెలిపారు.

## నిత్య ప్రేమ పాటలు

ప్రేమకు సమయం లేదంటూ ఇటీవలే తన రాబోయే చిత్రం ‘కాదలిక్క నేరమిల్లై’ చిత్రాన్ని ప్రకటించింది అందాల తార నిత్యామేనన్. ఆమె, జయం రవి జంటగా నటిస్తున్న చిత్రమిది. కిరుతిగ ఉదయనిధి దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని ‘యెన్నై ఇజుక్కుతాడి’ అనే మొదటి గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. యువతను ఆకట్టుకునేలా సాగుతున్న ఈ పాటను ఏఆర్ రెహమాన్ స్వరపరిచారు. జయం రవి, నిత్యల మధ్య ప్రేమను చూపిస్తోన్న ఈ గీతం సినీప్రియులను అలరిస్తోంది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా నిర్మాణానంతర పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. యోగిబాబు, వినయ్, లాల్ తదితరులు నటిస్తున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపింది చిత్రబృందం. ప్రస్తుతం నిత్య జాబితాలో ‘ఇడ్లీ కడై’, ‘డియర్ ఎక్సెస్’ చిత్రాలున్నాయి.



## విజయ్ దేవరకొండతో రష్మిక మందన్న సీక్రెట్ డేటింగ్..

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. ‘గీత గోవిందం’ ‘డియర్ కామ్రేడ్’ చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు.అయితే రీసెంట్‌గా సాహిబా అనే మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించిన విజయ్.. ఈ ఆల్బమ్ ప్రమోషన్స్‌లో భాగంగా.. తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను సింగిల్ కాదని నాకు 35 ఏళ్లు వచ్చాయి.






## సుకుమార్, రామ్ చరణ్ సినిమాలో సాయి పల్లవి.?



**టా**లీవుడ్ అగ్ర దర్శకుడు సుకుమార్ పుష్ప 2 సినిమాతో ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. గత 5 ఏండ్లుగా ఈ ప్రాజెక్ట్‌తోనే ట్రావెల్ అవుతున్నాడు సుకుమార్. అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం కొన్ని రోజులు గ్యాప్ తీసుకోనున్నాడు సుకుమార్. అయితే పుష్ప 2 అనంతరం ఈ లెక్కల మాస్టార్ రామ్ చరణ్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌సీ17 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా.. సాయి పల్లవిని తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రామ్ చరణ్‌తో ఫస్ట్ జోడి కట్టబోతుంది సాయి పల్లవి. కాగా దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.